ఇండ్ల యజమానులకు న్యాయం చేస్తాం

అల్వాల్‌లోని గ్రామ సభలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 20: ఇండ్ల యజమానులు నష్టంపోకుండా న్యాయం చేస్తామని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి హామీ ఇచారు. గురువారం అల్వాల్‌లోని విద్యానికేతన్ కాలేజీలో ఎలివేటర్ కారిడార్ నిర్మాణం కోసం భూసేకరణ పునరావాసం, పునరుపాధి కోసం అల్వాల్, లోతుకుంట గ్రామాల ప్రజల కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కోల్పోతున్న భూమి వివరాలు, తమ ఫిర్యాదులను ప్రభుత్వానికి తెలపాలని అన్నారు. నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మనోహర్, ఎస్‌డీసీ శంకర్, తహసీల్దార్ రాము లు, డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వరిపంటకు నీటి విడుదల

శామీర్‌పేట పెద్ద చెరువు నుంచి విడుదల చేసిన నీరు

శామీర్‌పేట, మార్చి 20: రైతు సమస్య పరిష్కారం కోసం ముందుండి పని చేస్తానని సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మరాశిపేట, పొన్నాల్, జగ్గంగూడ గ్రామాలకు సాగునీటి సమస్యపై రైతులు సొసైటీలో విన్నవిం చారు. స్పందించిన చైర్మన్ వెంటనే తహసీల్దార్, కాలేశ్వరం ప్రాజెక్ట్ ఏఈఈకి రైతుల సమస్యలను వివరించారు. ఆయా గ్రామాల్లో వరి పంటలు చిరుపొట్ట దశలో ఉన్నయని, రైతులు వారి పంట పొలాలకు సరిపడా నీరు అందించలేకపోతున్నారని లెటర్ రూపకంగా తెలిపారు. దీంతో రైతాంగానికి కావాల్సిన నీటిని గురువారం శామీర్‌పేట పెద్ద చెరువు ద్వారా వదిలారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కీసర, మార్చి 20: పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని చీర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కో-ఆప్షన్ సభ్యులు బోడ శ్రీనివాసరావు అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధి చీర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోల సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడ్కోల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

మేడ్చల్ కిష్టాపూర్ రోడ్డులో ఉన్న పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం

మేడ్చల్, మార్చి 20: శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు మేడ్చల్‌లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మేడ్చల్ మండల పరిధిలో 11 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో 2800 పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. 10 పరీక్షా కేంద్రాలు పట్టణ పరిధిలోనే ఉండగా ఒక్క పరీక్షా కేంద్రం మాత్రం మేడ్చల్ పట్ట ణానికి దూరంగా దాదాపు 8 కిలో మీటర్ల దూరంలో డబిల్‌పూర్ నజరేన్ గ్రామర్ స్కూల్ ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బంది పడాల్సి పరిస్థితి ఉంది. పరీక్ష నిర్వహణకు ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్మెం టల్ ఆఫీసర్‌ను నియమించారు. ఇప్పటికే వారికి జిల్లా స్థాయిలో శిక్షణనిచ్చి, వారి ద్వారా ఇన్విజిలెటర్లకు శిక్ష ణనిచ్చారు. మేడ్చల్లో 11 కేంద్రాలు ఉండగా జడ్పీహె చ్‌ఎస్ (బాలుర), టీఎస్ఎస్ డబ్ల్యూఆర్ స్కూల్లో 240 మంది చొప్పున, న్యూలిటిల్ లిల్లీ, జడ్పీహెచ్ఓఎస్ అత్వెల్లి, సెయింట్ కారెట్ స్కూల్లో 220 మంది చొప్పు న, సెయింట్ ఆన్స్, నజరేన్ గ్రామర్ స్కూల్, ఎస్ఎస్ జీలో 200 మంది చొప్పున, జడ్పీహెచ్ఎస్ గుండ్లపో చంపల్లి, పాపరాయ విద్యాలయంలో 180 మంది చొప్పున పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై అధికారులుఉ సమీక్ష నిర్వహిం చారు. ఆన్‌లైన్లో సమావేశాలు నిర్వహించి, డీఈవోతో పాటు ఉన్నతాధికారులు సీఎస్, డీవోలకు పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లు, ఇన్విజిలెటర్ల శిక్షణ గురించి అడి గి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, ఫ్యా న్లు, తాగునీరు, సీసీ కెమెరా తదితర సౌకర్యాలను అధి కారులు పరిశీలించారు.

బాక్స్ డ్రెయిన్ నిర్మాణంతో ముప్పు సమస్యకు పరిష్కారం

క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి చర్చిస్తున్న ఎస్ఎన్‌డీపీ అధికారులు

మల్కాజిగిరిమార్చి20: బాక్స్ డ్రెయిన్ నిర్మాణంతో వరద ముంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నా రు. గురు వారం బోయిన్‌పల్లిలోని క్యాం పు కార్యాలయంలో ఎస్ఎన్ డీపీ అధికారులతో బాక్స్ డ్రైన్ నిర్మాణంపై ఎమ్మెల్యే వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభు త్వం బాక్స్ డ్రైయిన్‌ల నిర్మాణం కోసంరూ.1.70కోట్ల నిధులను మం జూరు చేసిందన్నారు. మౌలాలి డివి జన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ మెయి న్ రోడ్డు నుంచి డాక్టర్ కృష్ణానగర్ మీదుగా వెళ్లి బండ చెరువులో కలి సేలా బాక్స్ డ్రెయిన్ నిర్మాణాలను చేపడతామన్నారు.ఎస్ఎన్‌డీపీ ఏఈ ఈ వశిష్ఠ, డిప్యూటీ ఈఈ సందీ ప్ అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రజాధనంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రతి ప్రాజెక్టు నాణ్యత ప్రమాణాలను అధికారులతో పాటు స్థానికులుకూడా పర్యవేక్షించినప్పుడే, ప్రజలకు ప్రయోజనం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ జేఏసీ అధ్యక్షుడువెంకన్న, అమీణు ద్దీన్, భాగ్యానంద్ రావు, నవాబ్, దినేశ్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు పంపిణీ

నేరేడ్‌మెట్: వివిధ ఆరోగ్య సమ స్యలతో సీఎం సహాయ నిధికి దర ఖాస్తు చేసుకున్న గౌతంనగర్ డివిజ న్‌కు చెందిన బాధిత కుటుంబానికి గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైష్ణ వి దేవి రూ.14వేలు, కిరణ్‌లోయ రూ.60వేలు,శ్రీదేవి 60వేలు, ఎలోన్ రూ. 36వేల ఎల్ఓసీ చెక్కులను వారికి ఎమ్మెల్యే మర్రి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రామయాదవ్, బైరుఅనిల్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కీసర, మార్చి 20: పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని చీర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కో-ఆ ప్షన్ సభ్యులు బోడ శ్రీనివాసరావు అన్నారు. దమ్మాయి గూడ మున్సిపాల్టీ పరిధి చీర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోల సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడ్కోల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కీసర, మార్చి 20: కరీంగూడలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగారం మున్సిపాల్టీ పరిధిలోని కరీంగూ డలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘంకు ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా దేశం రవీందర్‌గౌడ్, ఉపాధ్య క్షులుగా దేశం అంజయ్యగౌడ్, కార్యదర్శిగా దేశం వెంకటేశ్‌గౌడ్, కార్యవర్గసభ్యులుగా శ్రీకాంత్‌గౌడ్, ఉమమహేశ్వర్‌గౌడ్‌లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. అనం తరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యు లను శాలువతో ఘనంగా సత్కరించారు.



కరీంగూడలో నూతనంగా ఎన్నుకున్న కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గ సభ్యులు

అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతర పోరాటం

బ్యాంక్ కాలనీలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి, కార్పొరేటర్

ఉప్పల్,మార్చి 20: అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లో సుమారు కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్, బన్నాల గీతా ప్రవీణ్ ముది రాజ్‌తో కలిసి గురువారం ఎమ్మెల్యే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిధులను తీసుకువస్తామని పేర్కొన్నారు. కాలనీ వాసుల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాలనీలో డ్రైనేజీ, నీటి కొరత సమస్యలు లేకుండా నిధులు తీసుకువచ్చి పనులు చేపట్టేలా చూస్తామ న్నారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ నాయకులు కొండల్ రెడ్డి, మోహన్, మధుసూ దన్ రెడ్డి, నర్సింగరావు, జగన్ ,రవీందర్ రెడ్డి ,రవీం దర్ రాజు, లక్ష్మణ్, మహేందర్, మాసశేఖర్ ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: వంపుగూడలో నిర్మించే మైసమ్మ గుడి ఆలయ శంకుస్థాపన ఏప్రిల్ 3న జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆలయ కమిటీ ప్రతిని ధులు కోరారు.

గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సైనిక్‌పు రిలోని ఆయన నివాసంలో కలిసి ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు.

ఓటీఎస్‌కు ఇంకా పది రోజులే గడువు

కాప్రా,మార్చి 20: ఆస్తిపన్ను బకాయిల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిన వన్‌టైం సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం 10 రోజుల్లో ముగియనుందని, గృహస్తులు తమ పన్ను బకాయిల చెల్లింపులను వెంట నే చెల్లించాలని, పడ్డీపై 90 శాతం రాయితీ పొందాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిష నర్ డి. జగన్ కోరారు. సర్కిల్ కార్యాల యంలో డీసీ మాట్లాడుతూ 2024-2025 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను వసూలు టార్గెట్ రూ. 61.18 కోట్లు కాగా గురువారం వరకు రూ.52.24 కోట్ల ఆస్తి పన్ను వసూలు అయిందని, ఇంకా రూ. 8.94కోట్లు వసూలు కావాల్సి ఉందని జగన్ పేర్కొన్నారు అన్ని పని రోజులతో పాటు ఆదివారాలు కూడా సర్కిల్ కార్యా లయంలో ఆస్తిపన్ను కౌంటర్లు తెరిచి ఉం టాయని డీసీ తెలిపారు. మొండిబకాయి దారులు 500 మందికి రెడ్ నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. ఈనెల 31 వరకు తప్పకుండా ఆస్తిపన్ను చెల్లించాలని ఆయన సూచించారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పీర్జాదిగూడమార్చి20:విద్యార్థులు చెడువ్యసనాలకు దూరం గా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సీఐ గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మేడిపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగా హన కల్పించారు.

జాబ్ మేళాకు స్పందన

కీసర, మార్చి 20: కీసరలో నిర్వహించిన జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభిం చింది. ఫాక్స్‌కాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వ ర్యంలో మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. నిరుద్యోగ యువతీ యువకుల నుంచి అపూర్వ స్పం దన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాలో 100 మందికి ఉద్యోగావకాశాలు లభించాయన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **Mr Medala Venkatesh Goud** R/o 4=4=278/1, Koundinya Nagar, Nacharam, VTC,Uppal, R.R.Dist . This notice is hereby given to the general public that wife of My client Mrs Medala Madhavi Goud is the owner of Plot No.91 part, admeasuring 242 Sq.Yds, in Sy. Nos. 83, 84, 85, & 86/1 situated at Ward no. 4, Block No.5, Koundinyanagar, Nacharam, Kapra Municipality, Uppal Mandal, Medchal- Malkajgiri dist my client has lost/misplaced his **original link title deed bearing Gift Deed no. 5646 of 2929 dated 09.06.2020 executed in favour of Mrs Kantevari Rajani by Mr Kantevari Srinivas** pertaining to Plot No.91 part admeasuring 10 Sq.Yds situated in Sy. Nos. 83, 84, 85, & 86/1, Block No.5, Koundinya nagar, Nacharam, Kapra Municipality, Uppal Mandal, Medchal-Malkajgiri dist.

Further it is informed that, any person finding the above mentioned Title deed may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 7 days from the date of publication of this notice with relevant documents in support of their claim, As otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- **K.RAM RATAN REDDY**
Advocate
Office Address: Plot No.A 4/B, Ground Floor, Near KFC, Vikrampuri Colony, Secunderabad-500009. **Cell: 9390399911**

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ **శ్రీమతి ఎం.లక్ష్మీ రాధిక,** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, ముదుపరపల్లి గ్రామం వద్ద గల సర్వే నెం. 1, 16, 17, 19, 19/1, 20, 21, 22, 23, 24, 25, 36/పార్ట్, 50/పార్ట్ మరియు 75/1లో 200.00 చ.గజాల ప్లీన్‌స్థలం, ప్లాట్ నెం. 135 (అసెస్‌మెంట్ నెం. 135)పై నిర్మించబడిన, 850.00 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో, ఇం.నెం. 2-53 యొక్క యజమాని మరియు దానిని 24-02-2025 తేదీనాటి రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 2339 ఆఫ్ 2025 ద్వారా కొనుగోలు చేశారు.

నా క్లయింట్ ముదుపరిపల్లి నుండి మజీద్‌పూర్‌కు సదరు డాక్యుమెంట్లతో ప్రయాణిస్తుండగా 22-11-2023 తేదీనాటి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 16446/2023 పోయినది మరియు నా క్లయింట్ వద్ద ఒరిజినల్ అందుబాటులో లేదని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఎవరేని వ్యక్తి పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఏదేని క్లెయిమ్, హక్కు, ట్రిటిల్, ప్రయోజనం లేదా అభ్యంతరం(లు) ఉన్నచో వారు పదినేను (15) రోజుల్లోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలు మరియు సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించండి, ఆతరువాత ఎలాంటి క్లెయిలు అనుమతించబడవు.

ఇక్కుర్తి రవి కుమార్, అడ్వకేట్
ప్లాట్ నెం. 19, జానకీ నగర్, ఓల్డ్ అల్వాల్, అల్వాల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, **సంప్రదించు నెం. 8143362027.**

CAUTION NOTICE

This is to inform the general public that our client Sri Salpeta Satyanarayana, S/o. Late Sri Saipeta Muthyalu is the absolute owner and is in physical possession and enjoyment of all that Plot bearing Plot No. 20, admeasuring 170 Sq.Yards in Survey No. 725/A, Anjaiah Nagar Colony, Gundlapochampally Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. Having acquired the same from its rightful owners Sri K.N.S. Narayanan, Sri Y.K.Guruwara in the year 1990. Our client is in possession and enjoyment of the said property since the year 1990. One Mr. Palle Janardhan and Mr. A.Ashok have created fabricated documents in respect of the said property and are falsely claiming to be the owners of the same, aggrieved by the same, our client filed a suit for declaration of title and for other reliefs vide O.S.No. 164 of 2025 and the same is pending on the file of the I Addl. Junior Civil Judge at Athvelly, Medchal-Malkajgiri District. One Mr. Ch.Sai Kamal is also claiming to be an agreement of sale holder and these three people are trying to alienate the said property.

Hence, the general public is cautioned not to deal/transact with Sri Palle Janardhan, Sri A.Ashok and Sri Ch.Sai Kamal in respect of the said property as the same is subject matter of O.S.No. 164 of 2025 and the same is pending on the file of the I Addl. Junior Civil Judge at Athvelly, Medchal-Malkajgiri District. Any person who deals in the said property from these persons will be doing so at their own risk and such transactions will not be recognized and binding on our client Sri Saipeta Satyanarayana.

Sd/- T.NATRAJ, Advocate
Plot No. 5, Phase-I, Kamalapuri Colony, Hyderabad-500 073, **(M): 8008884261.**

వ్యవసాయ రంగంపై పాలకుల నిర్లక్ష్యం

చీర్యాల్‌లో మండల రైతు మహాసభ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కీసర, మార్చి 20: వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ అనారు. గురువారం మండలంలోని చీర్యా ల్ వార్డు కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రో త్సాహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్ట పడి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు దోచుకుంటున్నారని మండిప డ్డారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకో న్నారు. మండల అధ్యక్షురాలుగా కోల శోభ, ప్రధాన కార్యదర్శిగా కొండ చిత్తారి, ఉపాధ్య క్షులుగా ఎన్. వెంకటేశ్‌యాదవ్, కోశాధికా రిగా భరత్, సహాయకార్యదర్శిగా ఎ. అనిల్, కోలా కృష్ణ పాల్గొన్నారు.

గురుకుల్ అభివృద్ధిపై పాలకుల నిర్లక్ష్యం తగదు

ఘట్‌కేసర్ నుంచి ముఖ్యమంత్రికి ఉత్తరాలు పంపుతున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్,మార్చి 20: గురుకుల్ విద్యాల యాన్ని అభివృద్ధి పరచడంలో పాలకుల నిర్లక్ష్యం తగదని గురుకుల్ పూర్వ విద్యార్థి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాద వ్ అన్నారు. సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్య మంలో భాగంగా పూర్వ విద్యార్థి బొమ్మ గోని లక్ష్మీనారాయణ గౌడ్ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాలను పంపించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్త కొండ వెంకటేశ్, కందిప్రేమ్‌కుమార్, శివరాత్రి సురేష్, ఇమ్ము, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

మల్లాపూర్, మార్చి 20: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కాలనీలలో దశలవా రీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ జే. ప్రభుదాస్ అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయన గురువారం డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్య క్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇనెస్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు ఉన్నారు.

ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ జి శ్రీనివాస్ రెడ్డి

వందశాతం పన్నులు వసూలు చేయాలి

శామీర్‌పేట, మార్చి 20 : వంద శాతం పన్నులు వసూలు చేయాలని ఇన్‌చార్జీ డీపీవో సాంబశివరావు సూచించారు. మూడు చింతలపల్లి గ్రామాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరిం చాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు 80 శాతం ట్యాక్స్ వసూలు చేయడంతో ఆయన సిబ్బందిని అభినందించారు. నెలా కరు వరకు వంద శాతం పన్నుల వసూలును పూర్తి చేయాలన్నారు. ముందు జాగ్రత్తగా తాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే రైతుల బోర్లను అద్దెకు తీసుకొని నీటి ఎద్దడిని నివా రించాలన్నారు. గ్రామంలో రిపేరుకు ఉన్న బోర్లు, చేతి పంపులు రిపేరు చేయించాల



రికార్డులు తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి డీపీవో సాంబశివరావు.

న్నారు. నర్సరీలో ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం మొక్కలు బతికేలా చూడాల న్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామం నుంచి ఏదైనా ఒక ప్రదేశాన్ని తీసు కొని పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చూడా లని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను

మూడుచింతలపల్లి జీపీని ఆకస్మిక తనిఖీ చేసిన డీపీవో

వేరు చేసి ఎరువును తయారు చేయాలని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ సపరేట్ చేయాలని, తడి చెత్త ద్వారా వర్మి కంపోస్ట్ వానపాముల ద్వారా ఎరువు తయారు చేసి పంచాయతీల్లో పెట్టిన మొక్కలకు ఉపయోగించి మిగిలినది పంచాయతీకి ఆదాయం వచ్చేలా చూడాల న్నారు. పొడి చెత్తతో ప్లాస్టిక్, వ్యర్థాలు పూర్తి స్థాయిలో ఒకచోట పెట్టి గ్రామ పంచాయితీకి ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్య క్రమంలో జీపీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్, మార్చి 20 : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు, సమస్యల సత్వర పరిష్కారా నికి శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు మేడ్చల్ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం నిర్వహించ నున్నట్లు డీఎం సుధా కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు నిర్ణీత సమయంలో 9959226152 నంబర్‌కు ఫోన్ చేసి, సమస్యలుతెలుపాలని, సూచనలు చేయాలని కోరారు.

ఉప్పల్,నారపల్లి ఫ్లై ఓవర్‌ను త్వరగా పూర్తి చేయాలి

పోచారం,మార్చి20:ఉప్పల్ -పోచారం మున్సిపా లిటీ నారపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని సీపీఐం డిమాండ్ చేసింది.ఈమేరకు ఈనెల 22న నారపల్లి నుంచి ఉప్పల్ రింగ్‌రోడ్డు వరకు వాహ నదారులతో కలిసి పాదయాత్ర నిర్వహించనున్నట్లు సీపీఐం నాయకులు చింతల యాదయ్య,ఎన్.సబితలు తెలిపారు.ఈ పాదయాత్రను సీపీఐం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్‌వెస్లీ పాల్గొని ప్రారంభిస్తారని అన్నా రు. వాహన దారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పాదయా త్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఈ ఫ్లైఓ వర్ పనులు పూర్తి కావడం లేదని సీపీఐం నాయకులు యాదయ్య,ఎన్.సబిత ఆరోపించారు.

సిగ్నలింగ్ టెలీకమ్యూనికేషన్ కార్యాలయం ప్రారంభం

నేరేడ్‌మెట్ , మార్చి 20: మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో కొత్తగా నిర్మించిన సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ కార్యాలయాన్ని దక్షిణమధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజి నీర్ పి.వి. మురళికృష్ణ గురువారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ డివిజన్ వివిధ శాఖల అధికారులను జేడ్ఆర్‌యూసీసీ సౌత్ సెంట్రల్ రైల్వే సభ్యుడు నూర్, హైదరాబాద్ డివిజన్ సభ్యుడు పి. భరద్వాజ్‌లు మురళికృష్ణను శాలువాతో సత్కరించారు.

విద్యార్థులు సాహిత్యంపై పట్టు సాధించాలి

ఘట్‌కేసర్,మార్చి 20: జ్ఞానపీఠ పురస్కారగ్రహితల సాహిత్యం అజరామమైనదని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదివి అవగతం చేసుకోవాలని ప్రముఖ కవి డాక్టర్ నాలేశ్వరం శంకరం సూచిం చారు.ఘట్ కేసర్‌మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మహేంద్ర హిల్స్) లో జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు సాహిత్య సమాలోచన అనేఅంశంపై జాతీయసదస్సు జరిగింది. విశ్వనాథ సత్యనారా యణ, డాక్టర్ సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ లు తెలుగు సాహిత్యానికి చేసిన సేవ ఎనలేనిదని కొనియాడారు. సదస్సు ముగింపు సందర్భంగా జ్ఞానపీఠ త్రయం పుస్తకాన్ని ఆవిష్కరిం చారు.ఈ సదస్సులో డాక్టర్ నందిని సిధారెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు కమలాకర్ శర్మ, తూర్పు మల్లారెడ్డి, శ్రీరంగాచార్య, లక్ష్మీ అసి రెడ్డి, చిరునగిరి శరత్ చంద్ర

అంకుషాపూర్‌లోని గురుకుల కళాశాలలో జరిగిన సదస్సులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ముఖ్య అతిథులుగా పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు వివ రించారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర హిల్స్ బుద్వేల్ భువన గిరి కళాశాలల ప్రిన్సిపల్ లు డాక్టర్ స్నేహలత సిహెచ్‌శారద అధ్యా పకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లు ఏర్పాటు

మల్లాపూర్, మార్చి 20 : జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో డివి జన్ పరిధిలో వీధి కుక్కల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్లను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి గురువాం పంపిణీ